ప్రకాశం జిల్లా తేది:26.10.2024

ఒంగోలు నగరంలో ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ అమలు తీరును స్వయంగా పరిశీలించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏఆర్ దామోదర్ ఐపీయస్ గారు

ప్రజల భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరనే లక్ష్యంగా ఒంగోలు నగరంలో ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పై స్పెషల్ డ్రైవ్ చేపట్టిన పోలీసులు , ట్రాఫిక్ నియమాలు పాటించండి... రోడ్డు ప్రమాదాల బారిన పడకండి: జిల్లా ఎస్పీ గారు

ఒంగోలు టౌన్ లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు , ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే చట్టరీత్యా చర్యలు తప్పవు.

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ దృష్ట్యా తీసుకునే చర్యల్లో భాగంగా వాహనదారుల ట్రాఫిక్ ఉల్లంఘనలు జరగకుండా, రోడ్డు భద్రతా నియమాలను పాటించేలా చూడటమే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు ఒంగోలు నగర పరిధిలో 61 ప్రధాన ఏరియాలతో పాటు ముఖ్య కూడళ్ల వద్ద పోలీస్ అధికారులు, సిబ్బంది శనివారం ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పై స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. (ఈ డ్రైవ్ లో ఇద్దరు అడిషనల్ ఎస్పీలు, ఇద్దరు డిఎస్పీలు, 10 మంది సీఐలు, 40 మంది ఎస్సైలు మరియు సిబ్బంది సుమారు మొత్తం 500 మంది) సరైన లైసెన్స్/రిజిస్ట్రేషన్/ పత్రాలు లేనివి, ఇన్సూరెన్సు, మాడిఫైడ్ సైలెన్సర్లు, మైనర్ డ్రైవింగ్, త్రిపుల్ రైడ్, ఇన్సూరెన్సు, నంబర్ ప్లేట్లు లేని/ ఇర్రెగ్యులర్ నంబర్ ప్లేట్లు ఉన్న 795 వాహనాలను తనిఖీ చేసి పలు వాహనాలకు చలానా మరియు సీజ్ చేయటం,45 ఆటోలు పట్టుకోవటం జరిగింది. నెంబర్ ప్లేట్లు సరిగా లేని సుమారు 900 బైకులకు నెంబర్ కనిపించే విధంగా బైకులకు ప్లేట్లను ఏర్పాటు చేయించారు.ఈ డ్రైవ్ లో రెండు దొంగ బైకులను పట్టుకోవటం గమనార్హం.

ఈ స్పెషల్ డ్రైవ్ జరుగుతున్న సమయంలో జిల్లా ఎస్పీ గారు అద్దంకి బస్టాండ్ సెంటర్, కొత్తపట్నం బస్టాండ్ సెంటర్, చర్చి సెంటర్, మామిడిపాలెం మరియు మంగమూరు జంక్షన్ ప్రాంతాల్లో స్వయంగా పర్యటించి ఎన్‌ఫోర్స్‌మెంట్ తీరు మరియు ట్రాఫిక్ సమస్యలను ప్రత్యేక్షంగా పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు తెలియజేసారు. ఒంగోలు టౌన్ లో ఎక్కడ ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముఖ్యమైన కూడలల్లో ట్రాఫిక్ ఎలాంటి అంతరాయం కాకుండా ముఖ్యంగా స్కూలు , కాలేజీ విద్యార్థులు వెళ్ళు సమయంలలో కూడా ట్రాఫిక్ సమస్య రాకుండా క్రమబద్ధీకరించాలని అధికారులను ఆదేశించారు.

రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ రూల్స్ పాటించడం అత్యంత అవసరమని, రహదారులపై ద్విచక్రవాహనాలు నడుపుతున్నవారు తప్పనిసరిగా వాహన పత్రాలు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ఎక్కువ స్పీడ్ తో వెళ్లరాదని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని తెలియచేసారు. వాహనాలతో కేవలం మన ప్రయాణం సులభతరం చేసుకోవడమే కాకుండా, రహదారి భద్రతా నియమాలు పాటిస్తే చాలు, మానవ జీవితాలను కూడా కాపాడవచ్చన్నారు.

ఒకవైపు ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ చేస్తూనే, పోలీసులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడిపే వారికి ఈ-చలానా ద్వారా జరిమానా విధిస్తూ, రోడ్డు భద్రత గురించి మరియు ట్రాఫిక్ రూల్స్ గురించి తెలియజేశారు. ట్రాఫిక్

నియమాలు అందరు తప్పక పాటిస్తే ప్రమాదాలను అరికట్టవచ్చని, ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా వాహనదారులు వ్యవహరిస్తే చట్టపరంగా చర్యలుంటాయని జిల్లా ఎస్పీ గారు హెచ్చరించారు. నగరంలో ఎలాంటి అంతరాయం లేని ట్రాఫిక్ వాతావరణం కల్పించేలా ప్రణాళికబద్ధ చర్యలు తీసుకుంటున్నామని, దానికి అందరూ సహకరించాలని కోరారు.

ఈ తనిఖీలో జిల్లాలోని *ASP* (అడ్మిన్)కె. నాగేశ్వరరావు, *AR ASP* అశోక్ బాబు, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ చంద్ర శేఖర్,ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఒంగోలు తాలూకా సిఐ అజయ్ కుమార్, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు టు టౌన్ సిఐ శ్రీనివాసరావు, ఒంగోలు రూరల్ సీఐ శ్రీకాంత్ బాబు, ఒంగోలు సబ్ డివిజన్ సిఐలు, *CIs*, *SIs* మరియు సిబ్బంది పాల్గొన్నారు.






